TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU




ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 3 సంచిక : 246 మంగళవారం 3 - 2 - 2026 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

## సిట్ చీఫ్ సజ్జనార్ వాఖ్యలు సరికాదు



- చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ అని ఎలా ప్రకటిస్తారు
- ఇది పోలీస్ మాన్యువల్‌కు వ్యతిరేకం అని తెలియదా
- కెసిఆర్ విచారణ తరవాత ప్రకటనపై హరీష్‌రావు అభ్యంతరం

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : చట్ట విరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయాంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. (8 పేజీలో...)

## వేల కోట్లు కూడపెడితే ప్రశ్నించవద్దా





- అడ్డంగా సంపాదించి... అధికార దుర్వినియోగం
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్
- రావి నారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : తెలంగాణలోపదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్ హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? (8 పేజీలో...)

## సర్పంచ్ ఎన్నిక కోసం కన్నకూతురు బలి

### ముగ్గురు సంతానం నిబంధనతో ఒకరిని చంపేసిన తండ్రి
### బాలిక హత్యను ఛేదించిన నిజామాబాద్ పోలీసులు

తెలంగాణ ముచ్చట్లు

నిజామాబాద్, ఫిబ్రవరి 2 : పంచాయితీ ఎన్నికల కోసం ఓ తండ్రి కన్నకూతురునే బలితీసుకున్నాడు. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న తండ్రి తన స్వార్థం కోసం అభం శుభం తెలియని ఆరేళ్ల కూతురిని హత్య చేసిన సంఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటన నిజామాబాద్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన పాండురంగ, త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హత ఉందని పాండురంగ దారుణమైన నిర్ణయం తీసుకున్నాడు. తన ఆరేళ్ల పెద్ద కూతురు ప్రాచీని బైక్‌పై తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఎఆర్‌పి శివారులో కాలువలో పడేసి చంపేశాడు. కెనాల్‌లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పాప మృతదేహాన్ని బయటకు తీసి.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో కన్న తండ్రే హంతకుడని తేలింది. పాండురంగ్‌తో పాటు అతనికి సహకరించిన గణెలిష్ షిండేను అరెస్ట్ చేశారు. బాలికను తీసుకువచ్చేందుకు ఉపయోగించిన బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ కేసులో మృతురాలు తండ్రి పాండురంగతో పాటు కేరూరు సర్పంచ్ గణెలిష్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

- దోషులు ఎవరో తేల్చాల్సి ఉంది
- ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు లేవు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి2:ఫోన్ ట్యాపింగ్‌కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియా తో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాష ణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. (8 పేజీలో...)

## కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

### సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ

తెలంగాణ ముచ్చట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్ర జాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచి వేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. (8 పేజీలో...)


## మేం గేట్లు తెరిస్తే
## బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు
### మంత్రి అడ్లూరి సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : మేం గేట్లు ఓపెన్ చేస్తే బీఆర్ ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డిని కాదని కేసీఆర్ దగ్గరికి వెళ్లే నేతలు ఎవరూ ఉండరని మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. (8 పేజీలో...)





## గ్యారెంటీల పేరుతో
## ఓట్లు దండుకున్న కాంగ్రెస్ !

### బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు
### ఛార్జ్‌షీట్ విడుదల చేసిన బిజెపి చీఫ్ రామచంద్రరావు

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 :గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు-మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. (8 పేజీలో...)

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి



- బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం
- బిజెపికి 8మంది ఎంపిలున్నా రాష్ట్రానికి శూన్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు

తెలంగాణ ముచ్చట్లు

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 2 : రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. (8 పేజీలో...)

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్

- సీపీ అంబర్ కిషోర్ ఝూ
- కమీషనరేట్ పరిధిలో
- 166 మంది బాలల విముక్తి

20 కేసులు నమోదు



తెలంగాణ ముచ్చట్లు

గోదావరిఖని టౌన్, ఫిబ్రవరి 02 : బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, పిల్లల భద్రతను పరిరక్షించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్--శ×× కార్యక్రమం విజయవంతమైందని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. జనవరి 1 నుంచి 31 వరకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్, ఎడ్యుకేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, హెల్త్ శాఖలు తదితర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో విస్తృత తనిఖీలు నిర్వహించగా, మొత్తం 166 మంది బాల బాలికలను విముక్తి చేసినట్లు వెల్లడించారు. ప్రతి డివిజన్‌కు ఒక ఎస్ఐతో పాటు నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, హోటళ్ళు, మెకానిక్ షాపులు, కిరాణా దుకాణాలు, పరిశ్రమలు, భిక్షాటన కేంద్రాలలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 30 మంది బాలురు, 18 మంది బాలికలు కలిపి 48 మందిని గుర్తించి, 5 కేసులు నమోదు చేసి 5 గురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. (8 పేజీలో...)

## కులం కాదు... గుణం చూసి ఓటెయ్యాలి...

### మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం
### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 : మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
మంగళవారం 3-2-2026



# అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన....తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2 (తెలంగాణ ముచ్చట్లు): సమాజహితం పనిచేస్తూ పత్రికా రంగంలో దినదిన అభివృద్ధి చెందుతున్న అక్షరం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఖమ్మం లో ప్రారంభించారు. అక్షరం న్యూస్ జిల్లా స్టాపర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో రూపొందించిన ఈ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న అక్షరం న్యూస్ దినపత్రిక భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు సీతారాములు జర్నలిస్టులు శాలువా కప్పి సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ గోవింద చారి, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం – పకడ్బందీగా నిర్వహణ

## -జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు





ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు): జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలలో ఉదయం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 974 మంది విద్యార్థులకు గాను 948 మంది హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,381 మందికి గాను 1,324 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,365 మందికి గాను 2,182 మంది హాజరై 83 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 703 మందికి గాను 685 మంది హాజరై 17 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,362 మందికి గాను 1,296 మంది హాజరై 66 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,065 మందికి గాను 1,982 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 83 మంది గైహాజరయ్యారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల ప్రారంభ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు జిల్లాలోని మణుగూరు, ఎడులబయ్యారం, భద్రాచలం ప్రాంతాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ల్యాబ్ సదుపాయాలు, హాజరు నమోదు విధానం, ప్రశ్నపత్రాల గోప్యత, తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్యామండలి మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన రోజుల్లో కూడా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇదే విధంగా శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

# పదో వార్డు అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం.!

## – మట్టా దేవజ్యోతి.



సత్తుపల్లి, ఫిబ్రవరి 2 (తెలంగాణ ముచ్చట్లు):సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే తన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి మట్టా దేవజ్యోతి తెలిపారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను కలిశారు. మట్టా దేవజ్యోతి మాట్లాడుతూ, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయకుమార్ 10వ వార్డు కౌన్సిలర్‌గా సేవ చేసే అవకాశం కల్పించారని గుర్తుచేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పదో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా పనిచేస్తానన్నారు. అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టి. భాస్కర్, జి. వీరస్వామి, నవీన్ కుమార్, ఎస్.కే. బాషా, శ్రీనివాసరావు, వై. లింగన్న నాగు, శేఖర్, శీను కందుకూరి, యోహాన్ కొత్తపల్లి, శ్రీకాంత్ పానేం తదితరులు పాల్గొన్నారు.



# ఆ గ్రామంలో "ఒక్క రాత్రి నర్సరీ".

## -హస్నాబాద్‌లో హరితహారం అద్భుతం..
## -వార్తలు వచ్చిన వెంటనే..ఒక్క రాత్రిలో నర్సరీ ప్రత్యక్షం..
## -మొన్న ఖాళీ నర్సరీ..నిన్న మొక్కల హడావుడి..
## -మొక్కలు వచ్చిందెక్కడి నుంచి..ఎవరు తెప్పించారు..!

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2 (తెలంగాణ ముచ్చట్లు): ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం హస్నాబాద్ గ్రామపంచాయతీలో హరితహారం పథకం చుట్టూ ఏర్పడిన వివాదం ఒక్క రాత్రిలోనే కొత్త మలుపు తిరిగింది. నిన్నటి వరకు మొక్కల జాడలేని నర్సరీ, సోమవారం తెల్లవారేసరికి మొక్కలతో నిండిపోయినట్లు కనిపించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. 24--2025 ఆడిట్ లెక్కల ప్రకారం హరితహారం కింద 16 లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసినట్లు నమోదు కాగా, 6వేల మొక్కలు ఉత్పత్తి చేసినట్లు రికార్డుల్లో ఉంది. అయితే నిన్నటి వరకు నర్సరీ పూర్తిగా ఖాళీగా ఉండటం, మొక్కల సంరక్షణకు సంబంధించిన ఆధారాలు కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. వార్త కథనాలు వెలువడిన వెంటనే ఒక్క రాత్రిలో నర్సరీ ప్రత్యక్షమవడం సహజమవుతుందా అనే ప్రశ్నల స్థానికుల్లో వినపడుతున్నాయి.. హస్నాబాద్ నర్సరీలో మొక్కలు ఎప్పుడు విమర్శలు లేకపోలేదు.. కాగితల పై చూపిస్తున్నటువంటి 6 వేల మొక్కలు నాటినట్లేనా..! బిల్లుల్లో మాత్రమే ఉన్నాయా అనే అనుమానాలు సర్వత్ర వినిపిస్తున్నాయి..హరితహారం పేరుతో ప్రజాధనాల దుర్వినియోగం జరిగిందనే అనే అంశంపై స్వతంత్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. 24--2025 హరితహారం ఖర్చులపై పూర్తి ఆడిట్, 6వేల మొక్కలపై ఫిజికల్ వెరిఫికేషన్, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఇలాంటి "ఒక్క రాత్రి నర్సరీలు"మరెన్నో కనిపించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా హరితహారం నర్సరీలో మొక్కల పెంపకం నెలల తరబడి జరిగే ప్రక్రియ. కానీ ఇక్కడ మాత్రం మొన్న ఖాళీగా ఉన్న నర్సరీ, నేడు మొక్కలతో నిండిపోవడం సహజమా..!అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నర్సరీలో ఒక్క రాత్రిలో ప్రత్యక్షమైన మొక్కలు ఎక్కడి నుంచి వచ్చాయి..!ఏ గ్రామ నర్సరీ నుంచి తెచ్చారు..! అన్న అంశంపై కూడా స్వతంత్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు..




# మణిగిల్ల గ్రామంలో తాగునీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక చర్యలు

## - సర్పంచ్ వలస శ్రీనివాస్ గౌడ్

పెద్దమందడి,ఫిబ్రవరి2(తెలంగాణ ముచ్చట్లు): పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో తాగునీటి శుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మణిగిల్ల గ్రామంలోని వాటర్ ట్యాంకులకు బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేపట్టి, వాటర్‌మ్యాన్ సోమయ్య సహకారంతో క్లీనింగ్ పనులు నిర్వహించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.వేసవి



కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటిలో ఎలాంటి కలుషితం ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ట్యాంకుల శుభ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తామని తెలిపారు.

# కుషాయిగూడలో ఇంటి దొంగతనం

## -భవానీ నగర్‌లో 44 గ్రాముల బంగారం అపహరణ





కుషాయిగూడ, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీ నగర్, రోడ్ నెం.3లో ఇంటి దొంగతనం కలకలం రేపింది. ఫిర్యాదిదారు కొలుకుల వెంకట సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం, ఆయన 30-01-2026న తన భార్య విజయ దుర్గ, పిల్లలు మాధవన్ (18), భాను శంకర్ (10) మరియు అత్త మట్టిగుంట శకుంతల (85)తో కలిసి స్వగ్రామమైన మాచర్లకు వెళ్లారు. 02-02-2026 అర్ధరాత్రి సుమారు 12:30 గంటలకు తిరిగి వచ్చి చూడగా, ఇంటి ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. లోపలికి వెళ్లి పరిశీలించగా రెండు పడకగదుల తలుపులు తెరిచి ఉండగా, అల్మారాలు విరిగిపోయి అందులోని వస్తువులు మంచంపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అల్మారాలో ఉంచిన బంగారం, వెండి ఆభరణాలు మరియు కొంత నగదు మాయం అయినట్లు గుర్తించారు. దొంగతనానికి గురైన వాటిలో 30 గ్రాముల బంగారు గొలుసులు, 5 గ్రాముల బంగారు చెవి కమ్మలు, 5 గ్రాముల బంగారు ఉంగరం, 4 గ్రాముల బంగారు లక్ష్మీ రూపాలు కలిపి మొత్తం 44 గ్రాముల బంగారం, వెండి వస్తువులు ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి దొంగతనం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు.


తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# నాచారం డివిజన్ కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు

## -కార్పొరేటర్ భర్తపై దాడి - బీజేపీ నాయకుడు పోతగాని గోపాల్ గౌడ్‌పై ఫిర్యాదు




నాచారం, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): నాచారం డివిజన్‌లో మహిళా కార్పొరేటర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, ఆమె భర్తపై దాడికి పాల్పడ్డ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనలో బీజేపీ నాయకుడు పోతగాని గోపాల్ గౌడ్‌పై కార్పొరేటర్ తన భర్తతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాచారం రైతు బజార్‌లో ఉన్న బోరు గత కొద్ది రోజులుగా పనిచేయకపోవడంతో తీవ్ర నీటి సమస్య ఏర్పడింది. గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్‌కు సంబంధించిన వైర్లను తెంపుకుపోవడంతో రైతు బజార్ వ్యాపారులు, అక్కడ ఉన్న బస్తీ దవాఖాన డాక్టర్లు, నర్సులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని వారు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. మహిళలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కార్పొరేటర్ ఎలాంటి ప్రభుత్వ నిధులు వినియోగించకుండా, తన సొంత ఖర్చులతోనే బోరు మోటార్ రిపేర్ చేయించేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో బోర్ వెల్ రిపేర్ కోసం కరెంటు వైర్ పనులకు కాకుండా కేవలం పైపులను బయటకు తీయడానికి మాత్రమే భువనగిరి టీం వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. పనులు పూర్తైన అనంతరం, ముందుగా నిర్ణయించిన ప్రకారం భువనగిరి టీం వారికి 14 వేల రూపాయలను పూర్తిగా చెల్లించడం జరిగింది. అనంతరం తెగిపోయిన వైర్ల స్థానంలో కొత్త వైర్లు ఏర్పాటు చేసి బోరు మోటార్ రిపేర్ పనులు కొనసాగించారు. ఈ సమయంలో నాచారం డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు పోతగాని గోపాల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డిలు రిపేర్ జరుగుతున్న ప్రదేశానికి చేరుకుని ఫోటోలు దిగారు. కార్పొరేటర్ తమ సొంత ఖర్చులతోనే రిపేర్ పనులు చేపట్టిన విషయాన్ని తెలియజేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం అక్కడికి రావడం ఎందుకని ప్రశ్నించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ భర్త సాయిజన్ శేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని, బోరు రిపేర్ పనులు ఎవరి ఆధ్వర్యంలో జరుగుతున్నాయో అక్కడి కార్మికులను అడిగి నిర్ధారించారు. అయినప్పటికీ గోపాల్ గౌడ్ అక్కడి నుంచి వెళ్లకుండా గొడవకు దిగారని ఆరోపించారు. మాటల తూటాలు పెరిగి తోపులాటకు దారి తీసింది. ఈ తోపులాటలో గోపాల్ గౌడ్ ఏదో వస్తువుతో దాడి చేయడంతో సాయిజన్ శేఖర్ చేతిపై మూడు చోట్ల తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగినట్లు తెలిపారు. గతంలో కూడా డ్రైనేజీ, రోడ్ల పనుల సమయంలో ఇదే వ్యక్తి ఇలాంటి దౌర్జన్య ప్రవర్తనకు పాల్పడ్డాడని, మహిళా కార్పొరేటర్‌లపై మర్యాదలేని వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని కార్పొరేటర్ ఆరోపించారు. ఈ ఘటనపై కార్పొరేటర్ తన భర్తతో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నాచారం డివిజన్‌లో గత పదేళ్లుగా కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసిన తమను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు కలిసికట్టుగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు.



# పదవి విరమణ పొందిన భూక్య పురుషోత్తం నాయక్‌కు అభినందనలు

## -ఓయూ రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితేందర్ నాయక్ ప్రశంసలు



కీసర, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): జగ్న నాయక్ తండా మంద్రాయి గ్రామంలో పేద రైతు కుటుంబంలో జన్మించిన భూక్య పురుషోత్తం నాయక్ జీవితం అనేక కష్టాలతో సాగినా, నిరాశకు లోనుకాక కష్టపడి ఎదిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఎంఏ, ఎంఎల్ఐఎస్‌సి, పీజీడీసీపీ విద్యార్హతలతో పాటు తెలుగు, ఇంగ్లీష్ హయ్యర్ టైపిస్టుగా నైపుణ్యం సాధించిన ఆయన, 1991లో గ్రంథాలయ శాఖలో టైపిస్టుగా ఉద్యోగంలో చేరారు. సుమారు 35 సంవత్సరాల పాటు వివిధ గ్రంథాలయ శాఖల్లో సేవలందించిన పురుషోత్తం నాయక్, విధి నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలనతో పాటు అధికారులు, సహోద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి విలువైన సేవలు అందించారు. పోటీ ప్రపంచంలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండానే స్వయంకృషితో ఎదిగిన వ్యక్తిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారు. క్లాస్ వన్ గెజిటెడ్ అధికారిగా పదవి విరమణ పొందిన సందర్భంగా, ఆయన సేవలను గుర్తించిన యూనివర్సిటీ అధికారులు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితేందర్ నాయక్ పాల్గొని పురుషోత్తం నాయక్‌ను ఘనంగా అభినందించారు.

# కెరీర్‌పై స్పష్టత ఉంటేనే విజయం.!

## - సమయపాలన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచన.

## - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ సదస్సులు.

సత్తుపల్లి, ఫిబ్రవరి 2 (తెలంగాణ ముచ్చట్లు): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తూ, సమయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడే స్వభావం అలవర్చుకుంటే లక్ష్యసాధన సులభమవుతుందని మోటివేషనల్ స్పీకర్ కోడే సతీష్ (నల్గొండ), వ్యక్తిత్వ వికాస బోధకులు పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కాకతీయ డిగ్రీ కళాశాల, విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థుల కోసం మోటివేషన్ అవగాహన సదస్సులు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోగడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోడే






సతీష్, పసుపులేటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం, కష్టపడే స్వభావం, ఇతరులను గౌరవించడం, స్వీయ నియంత్రణ, సామాజిక బాధ్యత, సానుకూల దృక్పథం, పరీక్షలకు సిద్ధమయ్యే విధానం, ప్రిపరేషన్, ప్రజెంటేషన్ నైపుణ్యాలపై సూచనలు చేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన సదస్సులో సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర, సంస్కృతి--సాంప్రదాయాల ప్రాధాన్యం, విద్యా రంగం, ఆర్థిక అభివృద్ధిలో మహిళలు సాధిస్తున్న విజయాలు, భవిష్యత్తులో వారి ముందున్న అవకాశాలపై వివరించారు. భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన అవగాహనతో ఉన్నత చదువులకు సిద్ధమవుతూ వాటి సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా బాధ్యతతో చదువుతూ కష్టపడే స్వభావాన్ని అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు వీరారెడ్డి, దొడ్డ కృష్ణయ్య, మందపాటి చెన్నారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు రాజకీయ డ్రామాలే: కాంగ్రెస్ ఆరోపణ



ఎల్కతుర్తి, జనవరి 02( తెలంగాణ ముచ్చట్లు): సిట్ విచారణలో భాగంగా అధికారుల విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా రాజకీయ డ్రామాలేనని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తప్పు చేయనప్పుడు భయం ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ తప్పు చేయలేదని భావిస్తే విచారణను ధైర్యంగా ఎదుర్కోవాలే గానీ, ప్రజలను రోడ్డెక్కించి ఆందోళనలు చేయడం అనవసరమని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను చట్టాలకు అతీతుడిగా చూపించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని స్పష్టం చేశారు. శిబు సోరెన్, జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, యడ్యూరప్ప వంటి ప్రముఖ నాయకులే చట్టానికి లోబడి విచారణ ఎదుర్కొన్న ఉదాహరణలను ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం తెలంగాణను ధనిక రాష్ట్రంగా చేస్తానన్న కేసీఆర్, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. వేల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పుల భారాన్ని మోస్తూ ప్రజలకు పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, విద్య--వైద్య రంగాలకు నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతుంటే, అభివృద్ధిని జీర్ణించుకోలేని కేసీఆర్ మరియు ఆయన అనుచరులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌పై ఉన్న ఆర్థిక అక్రమాలు, అవినీతి ఆరోపణలపై సీబీఐ, ఈడీ సహా దర్యాప్తు సంస్థలతో సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. నిజాలు బయటపడితే కేసీఆర్ పాలనలో జరిగిన దోపిడీ ప్రజల ముందుకు వస్తుందని హెచ్చరించారు. చట్టాన్ని తప్పించుకునే ప్రయత్నాలు ఎంత చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందని, కేసీఆర్ అయినా సరే చట్టం ముందు తలవంచక తప్పదని వీరమల్లు రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.

# 17వ వార్డులో ఇంటింటా ప్రచారం... ప్రజలకు భరోసా.

## - సమస్యల పరిష్కారమే లక్ష్యం.- కొత్తూరు తులసి.



సత్తుపల్లి, ఫిబ్రవరి 2 (తెలంగాణ ముచ్చట్లు): సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 17వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తూరు తులసి, ఆమె భర్త కొత్తూరు ఉమామహేశ్వరరావుతో కలిసి వార్డులో గడపగడపకు వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కొత్తూరు తులసి మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో, మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో 17వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల దీవెనలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహకారం తనకు బలంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొత్తూరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, 17వ వార్డు ఓటర్లు తన సతీమణి కొత్తూరు తులసిని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తులసితో పాటు తాను కూడా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారి వెంట నిలబడి పరిష్కారం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.



TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక
మంగళవారం 3-2-2026



# నాసా ప్రాజెక్ట్‌లో ప్రతిభ కనబరిచిన తార్నాక నారాయణ విద్యార్థులు

## -అంతర్జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించిన 'మార్స్ మీల్ మేకర్స్' ప్రాజెక్ట్



తార్నాక, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): తార్నాకలోని నారాయణ పాఠశాల విద్యార్థులు నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్ట్ పోటీలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ నిర్వహించిన ఈ పోటీలో నారాయణ పాఠశాల విద్యార్థులు రూపొందించిన 'మార్స్ మీల్ మేకర్స్' ప్రాజెక్ట్‌కు శాస్త్రవేత్తల ప్రశంసలు లభించాయి. భవిష్యత్తులో భూమి వనరులు అంతరించిన పరిస్థితుల్లో, కుజ గ్రహంపై (మార్స్) మానవులు ఎలా జీవించగలరన్న అంశంపై ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. మార్స్ వాతావరణంలో మానవుల ఆహార అలవాట్లు ఎలా ఉండాలి, శరీరానికి అవసరమైన పోషకాహారం ఏమిటి, అక్కడి ఉష్ణోగ్రతలను మానవ శరీరం ఎలా తట్టుకోగలుగుతుంది వంటి అంశాలను శాస్త్రీయంగా ఈ ప్రాజెక్ట్‌లో వివరించారు. విద్యార్థులు పంపిన ఈ పరిశోధనాత్మక నివేదికను పరిశీలించిన అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, దీనిని రెండో స్థానానికి ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేయడంలో ఆర్‌డీ హెడ్ మనోహర్, కో-ఆర్డినేటర్ ఆజాద్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణ, అమూల్య విద్యార్థులకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వరావు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి చూపుతూ, భవిష్యత్తును అంచనా వేసే విధంగా ప్రాజెక్టులు రూపొందించడం గర్వకారణమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించడం నారాయణ విద్యా సంస్థ ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్పేస్ సెటిల్మెంట్ డిజైన్ పోటీలు నిర్వహిస్తున్నారని, గత సంవత్సరం కూడా తమ విద్యార్థులు రెండో స్థానం సాధించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో విజయం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విజయం సాధించిన విద్యార్థులు జలాల్ అబ్దుల్, తేజ వర్ధన్, అద్వైత్, నాగ హేమంత్, శ్రీ గణేష్, హసీబ్, ఎండీ జాహీరుద్దీన్, ఆయుష్ గోసామిలకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది. ఈ విజయం వెనుక కృషి చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళల భద్రతే మా ప్రాధాన్యత: డీసీపీ టి. ఉషా రాణి




మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): మహిళలు, బాలికల భద్రతకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. ఉషా రాణి స్పష్టం చేశారు. మహిళలను వేధించే ఎవరినీ చట్టం నుంచి తప్పించనివ్వబోమని, భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, పాఠశాలలు, కళాశాలలు, కూరగాయల మార్కెట్లు తదితర బహిరంగ ప్రదేశాల్లో షీ టీమ్స్ సాధారణ దుస్తుల్లో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ మహిళలపై వేధింపులకు పాల్పడే నేరస్థులను పట్టుకుంటున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిని కోర్టుల ముందు హాజరుపరచడంతో పాటు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. డీసీపీ పర్యవేక్షణలో ఎల్‌బీ నగర్ సీపీ క్యాంప్ ఆఫీస్‌లో ఈవ్-టీజర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. ఈ నెల 1 నుంచి 15 వరకు షీ టీమ్స్ మొత్తం 81 మంది నేరస్థులను (64 మంది మేజర్లు, 17 మంది మైనర్లు) అరెస్టు చేశాయి. అదే కాలంలో మహిళల నుంచి 97 ఫిర్యాదులు అందగా, ఫోన్ కాల్స్ ద్వారా వేధింపులు 17, సోషల్ మీడియా ద్వారా వేధింపులు 36, ప్రత్యక్ష లేదా శారీరక వేధింపులు 44గా నమోదయ్యాయి. ఈ ఫిర్యాదులపై 9 క్రిమినల్ కేసులు, 29 చిన్న కేసులు నమోదు చేయగా, 52 మందికి కౌన్సెలింగ్ అందించారు. వ్యక్తిగత ఫోటోలతో బెదిరింపులు, రోడ్డుపై మహిళలపై దాడులు, కళాశాల విద్యార్థినులపై వేధింపుల వంటి కీలక కేసుల్లో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జనవరి 1 నుంచి 15 వరకు 36 కార్యక్రమాలు నిర్వహించి, మహిళల హక్కులు, చట్టాలు, భద్రతా జాగ్రత్తలపై 4,566 మందికి అవగాహన కల్పించారు. మెట్రో రైళ్లలో నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్లలో మహిళల కోసం కేటాయించిన కంపార్ట్‌మెంట్లలో ప్రయాణించిన ముగ్గురు పురుషులను గుర్తించి జరిమానాలు విధించారు. వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు వెంటనే మల్కాజ్‌గిరి షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 8712662111 లేదా సంబంధిత ప్రాంత షీ టీమ్ నంబర్లను సంప్రదించాలని డీసీపీ సూచించారు. మహిళలు ధైర్యంగా సంఘటనలను నివేదించాలని, పోలీసులు పూర్తిగా అండగా ఉంటారని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసిపి షీ టీమ్స్ పి. వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఎం. ముని, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్ సిబ్బంది మరియు కౌన్సెలర్లు పాల్గొన్నారు.




# కర్మాన్ ఘాట్‌లో ఇళ్ల కూల్చివేతపై ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత మర్చిపోయిన అధికారుల తప్పిదాలకు అమాయక ప్రజలు బలవుతున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కర్మాన్ ఘాట్ ప్రాంతంలో ఇళ్లను ఖాళీ చేయించడంతో రోడ్డుపై ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈటల రాజేందర్ అక్కడికి చేరుకోగానే బాధితులు భావోద్వేగానికి లోనై ఏడ్చుకుంటూ ఆయన కాళ్లపై పడుతూ తమ గోడు వినిపించారు. సుమారు 35 ఏళ్ల క్రితం కష్టపడి కొనుగోలు చేసి ఇళ్లు కట్టుకున్న తమను ఇప్పుడు అకస్మాత్తుగా ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "దేవాలయ భూములు, అసైన్‌మెంట్ భూములు, బఫర్ జోన్ భూములంటూ ప్రజలు కట్టుకున్న ఇళ్లను కూల్చివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇళ్ల



నిర్మాణానికి, లే అవుట్లకు అనుమతులు ఇచ్చింది అప్పటి కలెక్టర్లు, రెవెన్యూ, జిహెచ్‌ఎంసి అధికారులు కాదా?" అని ప్రశ్నించారు. కర్మాన్ ఘాట్‌లోని సర్వే నంబర్ 110లో 1992లో, అంటే 35 ఏళ్ల క్రితం సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి లే అవుట్ చేయగా పేదలు స్థలాలు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. "అప్పుడు దేవాలయ భూమి అని తెలియదా? రోడ్లు ఎలా వేశారు? నీరు, కరెంట్ కనెక్షన్లు ఎందుకు ఇచ్చారు?" అని నిలదీశారు. అర్ధరాత్రి పూట ఇరవై కుటుంబాలపై దౌర్జన్యం చేయడం అమానుషమని, చిన్న పిల్లలు, మహిళలపై కనికరం లేకుండా వ్యవహరించడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. "పోలీసులు, అధికారులు ప్రజలపై యుద్ధం చేయడానికేనా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణలు, కబ్జాలకు తాను వ్యతిరేకమని స్పష్టం చేసిన ఈటల రాజేందర్, "కానీ ముప్పై, నలభై ఏళ్ల క్రితం ప్రభుత్వ అనుమతులతో కట్టుకున్న ఇళ్లను కూలగొట్టే అధికారం ఎవరికీ లేదు. అసలు లే అవుట్ చేసిన వారిని, అనుమతులు ఇచ్చిన అధికారులను అరెస్ట్ చేయాలి" అని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణమే ఉపశమనం కలిగించాలని, ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకోవాలని ఈటల రాజేందర్ కోరారు.

# రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2 (తెలంగాణ ముచ్చట్లు): రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ. 25,000/- తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరశీ గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకుల పంపిణీ...





ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు) :చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో అనంతసాగర్ యంగ్ వారియర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేర్పుల సుశీల 9వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. సుశీల కుమారుడు వేర్పుల బాబు కుటుంబ ఆర్థిక సహాయంతో గ్రామంలోని అర్హులైన ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, కన్నెగంటి వీరయ్య, నారపోగు వీరభద్రం, గడ్డం శ్రావణ్, వేర్పుల చిన్న రవి, వేర్పుల పెద్ద రవి,వేర్పుల సైదులు, సూరిపల్లి సైదులు గ్రామ సర్పంచ్ జడ ప్రమీల మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం – మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): సీఎంఆర్ఎఫ్ పేదలు, మధ్య తరగతి ప్రజలకు నిజమైన వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ కింద వైద్య ఖర్చుల బిల్లులను సకాలంలో మంజూరు చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు.సోమవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మందుముల పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు పెద్ద భారంగా మారుతున్న తరుణంలో, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్‌కుమార్‌కు రూ.60 వేల, సుజాతకు రూ.60 వేల, సురేందర్‌రావుకు రూ.60 వేల, బండారి బిక్షపతికి రూ.60 వేల, లీనోకు రూ.60 వేల, మారతమ్మకు రూ.26 వేల, రామగిరి తిరుమలకు రూ.28 వేల చొప్పున మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రమంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, కృష్ణా రెడ్డి, ఈగ అంజయ్య ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్, లూకాస్, మహేంద్ర ముదిరాజ్, సాగ శ్రీధర్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, సుధాకర్, డేవిడ్, బుల్లెట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# "పదేళ్లు పత్తాలేరు.. ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?"

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!





ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు): "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్మదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# సరస్వతీ శిశు మందిర్‌లో మాతృ సమ్మేళనం సప్త శక్తి సంగం

## ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, ఫిబ్రవరి 02 (తెలంగాణ ముచ్చట్లు): ఉప్పల్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మాతృ సమ్మేళనం -- సప్త శక్తి సంగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి గుజ్జుల చంద్రకళ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కుటుంబ ప్రబోధన మరియు పర్యావరణంపై భారతీయ దృష్టి అనే అంశంపై విశేషంగా చర్చించారు. విశ్వ మాంగళ్య సంస్థ సభ్యులు వరుని -- నారి శక్తి అంశంపై మహిళలకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథి రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ మహిళల పాత్ర అమోఘమని, మహిళలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నారీ శక్తి దేశ భవిష్యత్తును దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజుల మాతాజీ చేతుల మీదుగా విశిష్ట మహిళ విజయలక్ష్మికి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గోనె నీరజ, సరూపమ్మ, ఉమా, మందుముల అంజి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, అంకన్న రమాదేవి, మొసంగి ఉమాదేవి, శ్యామీర్‌పేట సుశీలమ్మ, పంగ రమ్య, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 150 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.




# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి - 02(తెలంగాణ ముచ్చట్లు): మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.



# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి..

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి - 2(తెలంగాణ ముచ్చట్లు) :ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు):వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 18 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.ఖమ్మం జిల్లాకు ఒకరు, వరంగల్ జిల్లాకు నలుగురు , మహబూబాబాద్ జిల్లా కు ముగ్గురు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 10 బదిలీపై వెళ్ళనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు కుమారుడు

## -పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

## -భరోసాను కల్పించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్ హెచ్-2843 నాయకత్వం సభ్యులు

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు) :గత నెల 28 వ తారీఖున సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు రహదారిపై జరిగిన కారు యాక్సిడెంట్ లో, టీబీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సామ్రాట్ గుప్తా తనయుడు తర్షిత్ తేజ కు, తొడ బొక్క విరిగి అత్యవసర సర్జరీ జరిగింది. సర్జరీ అనంతరం రాష్ట్ర వ్యవస్థాపకులు కన్వీనర్ మామిడి సోమయ్య మరియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, టీబీజేఏ నగర అధ్యక్షులు వి.ఆర్.ఎం ఛానల్ వెంకట్, హైదరాబాద్ నాగోల్ లోనీ పవన్ సాయి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో తర్షిత్ తేజను పరామర్శించడం జరిగింది. మామిడి సోమయ్య మరియు ఖమ్మం నుండి వచ్చిన జిల్లా నాయకులు, ఆపరేషన్ చేసిన డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ నీ సంప్రదించి, ఆపరేషన్ జరిగిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ విజయవంతం చేయటానికి తాము ఎంతో శ్రమపడినాము అని డాక్టర్ తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ కి టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. మామిడి సోమయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో మన యూనియన్ సభ్యులకు ఎవరికైనా అనుకోని సంఘటనలు జరిగిన ఎడల ఇప్పుడు తర్షిత్ తేజకు ఏ విధంగా అయితే ఆర్థికంగా మనోధైర్యాన్ని కల్పించామో, అదే విధంగా



ప్రతి యూనియన్ సభ్యునికి అండగా ఉంటామని వారు భరోసాను కల్పించారు. తర్షిత్ తేజ త్వరగా కోలుకోవాలని యధావిధిగా మళ్లీ తిరిగి పాఠశాలకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఇదే సమయంలో ఆపదలో ఉన్నటువంటి మన కుటుంబ సభ్యుడు సామ్రాట్ గుప్తా కుటుంబానికి ఆర్థికంగా, మన యూనియన్ తరుపున సహకారం అందించిన సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# సామాన్యుల నడ్డి విరిచే బడ్జెట్

## నిరాశ నిస్పృహలకు గురి చేసిన బడ్జెట్ నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా -విస్మరించారని సంపన్న వర్గాలకు ఊతమిచ్చేవిధంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు.ఈ బడ్జెట్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్తో మరోసారి తేటతెల్లమైందన్నారు. భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య చేరుకుందని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుందని ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్థావించలేదని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వాస్తవానికి దూరంగా బడ్జెట్లో అంకెల గారడీ చేశారు తప్ప మరోకటి లేదన్నారు. -మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల గురించి ఈ బడ్జెట్లో ఎక్కడ ప్రస్థావన లేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విబి జి రామ్ జీ గా మార్చి పూర్తిగా తొలగించే ప్రయత్నాన్ని చేస్తుందని నూతి తెలిపారు. కేటాయింపులు చేసినప్పటికీ రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పటం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని విద్య, వైద్యం లేని భారతదేశం ఎలా పురోగమిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కేటాయింపులు సరైన రీతిలో లేవని ఆయన తెలిపారు. బడ్జెట్ లెక్కల ప్రకారం రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోయే -అవకాశం ఉందని నూతి సత్యనారాయణ తెలిపారు. బడ్జెట్లో అంకెల గారడీ చేసి రూ.53 లక్షల కోట్లు చూపారు తప్ప ఆదాయ మార్గాలను చూపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేవలం అప్పుల వసూళ్లు, ద్రవ్య లోటు బడ్జెట్పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. 27శాతం అప్పులు వడ్డీలకే సరిపోతుందని దీనితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎలా చేపడతారని నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు,అంకెల్లో చూపడానికి తప్ప ఇది ఆచరణ సాధ్యమయ్యే బడ్జెట్ కాదన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గాన్ని



ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల ప్రస్థావనే లేదని ఇప్పటికే లేబర్ కోడ్ తో స్వేచ్ఛను హరించిన ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమాన్ని కార్మికులకు దూరం చేసిందని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికర -పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్షను ప్రదర్శించారని ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదని ఆయన తెలిపారు. కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదని ఆయన తెలిపారు.

# యువ మనసులను తీర్చిదిద్దడం: 'లిటిల్ హార్ట్స్ ఫెస్టివల్'లో విలువలతో కూడిన విద్యాబోధన






ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు) : డిజిటల్ శబ్దం బాల్యపు ప్రతిధ్వనులను మింగేస్తున్న నేటి కాలంలో, చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సియో) సాంప్రదాయ జ్ఞానానికి మరియు ఆధునిక అభ్యాసానికి మధ్య వారధిలా ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. 'లిటిల్ హార్ట్స్ ఫెస్టివల్' అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు; అది ఆటపాటలతో కూడిన విద్యాబోధన మరియు నైతికతతో కూడిన వినోదం కలగలిసిన ఒక అద్భుత వేదిక. ?తరగతి గదికి ఆవల..?ఈ పండుగ "మనసులను మలచడం -- వ్యక్తిత్వాలను తీర్చిదిద్దడం" అనే ప్రధాన సిద్ధాంతంతో నిర్వహించబడింది. పుస్తకాల్లోని పాఠాలకే పరిమితం కాకుండా, ఈ వేదిక గోడలు లేని రంగుల తరగతి గదిగా మారింది. ఇంటరాక్టివ్ స్టాల్స్ మరియు ఆసక్తికరమైన కృత్యాల ద్వారా, పిల్లలకు సామాజిక బాధ్యత మరియు వ్యక్తిగత సమగ్రత గురించి అవగాహన కల్పించారు. రేపటి పౌరులు పోటీతత్వంతో పాటు అంతే కరుణను కలిగి ఉండాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ?అనుభవాల రూపకర్తలు ఈ పండుగ విజయవంతం కావడంలో సియో విద్యావేత్తల పాత్ర ఎంతో కీలకం. మెంటర్లుగా మరియు సంరక్షకులుగా ద్వంద్వ పాత్రలు పోషిస్తూ, ఉపాధ్యాయులు ప్రతి విభాగాన్ని ఎంతో నిశితంగా ప్లాన్ చేశారు. వారి ప్రమేయం కేవలం వృత్తిపరంగానే కాకుండా, పిల్లల అభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను చాటిచెప్పింది. ఈ "ప్రత్యక్ష భాగస్వామ్యం" వల్ల ప్రతి బిడ్డ తాము గుర్తించబడుతున్నామని మరియు స్ఫూర్తి పొందుతున్నామని భావించారు. కుటుంబ బంధాల బలోపేతం ?తల్లిదండ్రుల భాగస్వామ్యానికి ప్రాముఖ్యత ఇవ్వడం ఈ పండుగలో ఒక ప్రత్యేకత. విలువలు అనేవి కుటుంబంలోనే ఉత్తమంగా పెరుగుతాయని గుర్తిస్తూ, పిల్లలతో కలిసి ఈ అభ్యాస ప్రయాణంలో పాల్గొనవలసిందిగా తల్లిదండ్రులను ప్రోత్సహించారు. విద్య అనేది పాఠశాల, సంస్థ మరియు ఇల్లు కలిసి చేసే ఉమ్మడి ప్రయత్నం అని ఇది గుర్తుచేసింది. ?"విద్యా నైపుణ్యంతో పాటు నైతిక విలువలు కలిగిన తరతరాన్ని నిర్మించడమే మా లక్ష్యం. మా పిల్లలు సమాజానికి ఆస్తిగా మారి, విలువల వెలుగును భవిష్యత్తులోకి తీసుకెళ్లాలని మేము కోరుకుంటున్నాము. ఈ దార్శనికతను నిజం చేసిన ప్రతి ఒక్కరికీ మేము కృతజ్ఞతలు తెలుపుతున్నాము."

వసీమున్నీసా, ఉమెన్స్ సిటీ మీడియా ఇంచార్జ్

ఒక చెరగని ముద్ర ఈ వేడుకలు ముగిసే సమయానికి, అక్కడ ఒక గొప్ప సామాజిక అనుబంధం కనిపించింది. 'లిటిల్ హార్ట్స్ ఫెస్టివల్' అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చడంలో మరియు విలువలను ఆచరణాత్మకంగా చూపడంలో విజయం సాధించింది. పాఠ్యపుస్తకాలకు ఆవల ఉండే సమగ్ర విద్యకు ఇది ఒక మార్గదర్శిగా నిలిచింది.

# విజయం కావాలంటే... ముందు నిన్ను నువ్వు నమ్ముకో

- ' ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చెరుకూరి రమేశ్..
- ' జేవీఆర్ కళాశాలలో 'పరీక్షలా.. భయమేందుకు' అంశంపై విద్యార్థులకు అవగాహన
- ' మోటివేషన్ క్లాస్ విజయవంతం
- ' 400మందికి పైగా హాజరైన పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2(తెలంగాణ ముచ్చట్లు): ఒక మనిషి జీవితంలో పైకి ఎదగాలంటే, ఇతరులపై కాకుండా తనపై తానే నమ్మకం పెట్టుకోవా లని.. అదే విజయానికి తొలి మెట్టు అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చెరుకూరి రమేశ్ అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రం లోని గ్లోబల్ రెయిన్ బో జేవీఆర్ కళాశాలలో పదో తరగతి విద్యా ర్థులు, తల్లిదండ్రులకు 'పరీక్షలా.. భయమేందుకు' అంశంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేశ్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలను ఎలా రాయాలో మెళకువలు నేర్పించారు. నమ్మకం ఉన్న చోట భయానికి చోటు ఉండదన్నారు. మిమ్మల్ని మీరు నమ్మితే, ప్రపంచం మిమ్మల్ని నమ్ముతుందన్నారు. నేను చేయగలను అన్న భావనే భయాన్ని ఓడిస్తుందన్నారు. నాకు రాదు అనేది కాకుండా నేను నేర్చుకుంటున్నాను గా మార్చండి... మన మాటలే మన మనసును నియం త్రిస్తాయన్నారు. ఎంత చదివామన్నది కాదు, ఎంత రాయగల మన్నదే పరీక్షలో ముఖ్యం. మనలో ఉన్న శక్తి, సామర్థ్యాలపై మనకే నమ్మకం లేకపోతే అవి బయటికి రావన్నారు. చాలా మంది విద్యార్థుల్లో భయం ఉంటుం దన్నారు. దానిని వీడితే విజయం సొంతం అవుతుందన్నారు. మన మీద మనకు నమ్మకం ఉంటే ప్రపంచం మనల్ని నమ్మక తప్పదన్నారు. చదువుకునేందుకు మంచి వాతావరణాన్ని సృష్టించుకోవాలన్నారు.. టీవీ, ఫోన్, కంప్యూటర్, మ్యూజిక్ ప్లేయర్కి దూరంగా ఉండాలి. స్పష్టమైన లక్ష్యాన్ని పెట్టుకోని ఏకాగ్రతతో చదవాలన్నారు. ఏ పనికి ఎంత సమయం కేటాయించాలో పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. యోగా, ధ్యానం వెుుదలైన టెక్నిక్స్ ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి 400మందికి పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ రెయిన్ బో జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఏర్పాద్ అహ్మద్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, ఇన్ చార్జులు పాపారావు, నాజియా, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU TELTEL12273 ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

# ఆరోగ్యం



## మీ మూత్రం ఏ రంగులో ఉందో గమనించారా?..

## ఈ రంగుల్లో ఉంటే మాత్రం కచ్చితంగా రోగం ఉన్నట్లే!

మన శరీరంలో ఏదైనా సమస్య ఉంటే మూత్ర పరీక్ష ద్వారా తెలుసుకుంటాం కదా. అయితే పరీక్ష లేకుండానే మన మూత్రం రంగును బట్టి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవచ్చు. మూత్రం సాధారణంగా కాకుండా వేరే రంగులో ఉంటే కచ్చితంగా మనం ఎదో సమస్యలో ఉన్నామని అర్ధం చేసుకోవాలి. మూత్రం ఏ రంగులో ఉంటే ఎలాంటి సమస్యలు వస్తాయనేది ఈ స్టోరీ ద్వారా తెలుసుకోండి.

ఎరుపు లేదా పింక్ కలర్

మూత్రం ఎరుపు లేదా గులాబీ రంగులో ఉంటే కిడ్నీ పాడైందని అర్థం. పింక్ యూరిన్ చూసిన వెంటనే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మూత్రం సాధారణంగా అదే కలర్‌లో కనిపిస్తుంటుంది. ఏదైనా ఆహారం తిన్నా, లేదా మందులు వేసుకున్నా మూత్రం పింక్ కలర్‌లో మారుతుంటుంది. అందుకే మీ మూత్రం పింక్ కలర్‌లో కనిపించగానే మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. ఒకవేళ మీరు ఎలాంటి ఆహారం తీసుకోకపోయినా, మీ మూత్రం అదే రంగులో కనిపిస్తే మాత్రం వెంటనే వైద్యులను సంప్రదించండి.

మూత్రం గోధుమ రంగులో ఉంటే.. మీ మూత్రం గోధుమ రంగులో ఉంటే, మీరు డీహైడ్రేషన్‌లో ఉన్నారని లేదా మీకు కాలేయం, మూత్రపిండాలకు సంబంధించిన ఆరోగ్య సమస్య ఉందని అర్థం. కాబట్టి మూత్రం రంగు పసుపు రంగులో ఉన్నట్లయితే, మీ మూత్ర పిండాలు, కాలేయంపై శ్రద్ధ వహించాలి. మద్యం సేవించడం వంటివి చేయకూడదు. ప్రమాదం మరింతగా ముదిరినట్లు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

పసుపు రంగులో ఉంటే.. మూత్రం పసుపు రంగులో ఉంటే కామెర్లు ఉందని అర్థం. కాకపోతే శరీరంలో నీటి శాతం తక్కువగా ఉన్నా కూడా మూత్రం పసుపు రంగులో వస్తుంటుంది. ఒకవేళ మీరు పుష్టిగా నీరు తాగుతున్నా మూత్రం పసుపు రంగులో కనిపిస్తే మాత్రం కచ్చితంగా కామెర్లకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వైద్యులను సంప్రదించి దానికి తగిన చికిత్స చేయించుకోవాలి. అలాగే మీ మూత్రం నారింజ లేదా ఆకుపచ్చ లేదా పసుపు రంగులో ఉంటే, కాలేయ ఆరోగ్య పరీక్ష చేయించుకోవడం మంచిది.

మూత్రం చాలా నురుగుగా ఉంటే

మూత్రంలో ప్రొటీన్ ఎక్కువగా వెళితే, మూత్రం నురుగుగా ఉంటుంది. మీరు మూత్ర విసర్జనకు వెళ్ళిన ప్రతిసారీ మీ మూత్రం నురుగుగా ఉంటే, మీకు కిడ్నీ లేదా మూత్రాశయ సమస్య ఉందని అర్థం. కాబట్టి మీరు దీన్ని కనుగొంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. మూత్రం నలుపు రంగులో ఉంటే.. మీరు విసర్జించే మూత్రం నలుపు రంగులో ఉంటే.. మీ శరీరంలో రసాయనం ఉందని అర్థం. మీరు దీన్ని కనుగొంటే, ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. రంగు లేకపోతే? మూత్రంలో రంగు లేకపోతే మనం ఆరోగ్యంగా ఉన్నామని కాదు. మూత్రం ఏ రంగులో లేకపోతే మీకు మధుమేహం ఉందని అర్థం. మూత్రం రంగు తేలికగా ఉన్నా, తరచుగా మూత్ర విసర్జనకు వెళ్తున్నా మీకు మధుమేహం ఉందని అర్థం చేసుకోవాలి.

## అన్నంతో టమాటో పులావ్.






**టమాటో పులావ్ తయారీకి కావాల్సిన పదార్థాలు** -టమాటో -లవంగాలు -యాలకలు -షాజీరా -ఉల్లిపాయ -ఆయిల్ -నెయ్యి -ఉప్పు -కారం -గరం మసాలా -ధనియాల పొడి -బాస్మతి రైస్ లేదా మిగిలిపోయిన అన్నం

టమాటో పులావ్ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి 2 టేబుల్ స్పూన్ల నెయ్యి, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ పోసి వేడి చేయండి. -ఆయిల్ కొంచెం వేడెక్కిన తర్వాత అందులో ఒక ఇంచు దాల్చిన చెక్క, 2 లవంగాలు, 2 యాలకలు, అర టీస్పూన్ షాజీరా, ఒక ఉల్లిపాయ చీలికలు వేసి బంగారు గోధుమ రంగె వచ్చే వరకు వేపుకోండి. -తర్వాత అందులో 1 టీస్పూన్ అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి కలిపిన తర్వాత రెండు పెద్ద టమాటోల గుజ్జు వేయాలి. ఇందుకోసం టమాటోలను మిక్సీలో వేసి మెత్తని గుజ్జులా చేసుకోండి. దానిని పాన్ లో వేయాలి. -తర్వాత అందులో అర చెంచా ధనియాల పొడి, అర చెంచా గరం మసాలా,1 టీస్పూన్ కారం,రుచికి తగినంత ఉప్పు వేసి మొత్తం కలిసేలా కలిపి పచ్చి వాసన పోయి ఆయిల్ పైకి తేలేంతవరకు వేయించుకోండి. తర్వాత అందులో 3 టమాటోల ముక్కలు వేసి పచ్చి వాసన పోయేంతవరకు మగ్గించుకోండి. -తర్వాత కొద్దిసేపు నానబెట్టి వండిన బాస్మతి బియ్యం 1 కప్పు ఇందులో వేసి బాగా కలుపుకోండి. ఇంట్లో మిగిలిపోయిన అన్నం కూడా వేసుకోవచ్చు. రైస్ వేసి కలిపిన తర్వాత దాని మీద కొంచెం కొత్తిమీర చల్లుకొని స్టవ్ ఆఫ్ చేస్తే టేస్టీ టమాటో పులావ్ రెడీ.

## హైదరాబాదీ వెజ్ దమ్ బిర్యానీ..



బిర్యానీ అంటే హైదరాబాద్..హైదరాబాద్ అంటే బిర్యానీ పేరు గుర్తుకువస్తది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లి బిర్యానీ తిన్నా హైదరాబాద్ బిర్యానీ టేస్ట్ రాదు. అందుకే ఈ భూమ్మీద బిర్యానీ అత్యంత టేస్టీగా ఉండేది ఎక్కడ అంటే హైదరాబాద్ అని చెప్పేస్తారు ఏ దేశంలో అయినా. అంత ఫేమస్ మన బిర్యానీ. అయితే హైదరాబాద్ దమ్ బిర్యానీ రెస్టారెంట్లలో వచ్చే టేస్ట్ మాదిరి ఇంట్లో కూడా రెడీ చేసుకోవచ్చు. హైదరాబాద్ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

హైదరాబాద్ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ తయారీకి కావాల్సినవి -బాస్మతి బియ్యం -క్యారెట్ -బీన్స్ -బంగాళదుంప -పచ్చిమిర్చి -నెయ్యి -పచ్చి బఠానీ -ఫ్రైడ్ ఆనియన్ -పచ్చిమిర్చి చీలికలు.

-దాల్చిన చెక్క -యాలకలు -షాజీరా -బిర్యానీ ఆకు -లవంగాలు -అల్లం వెల్లుల్లి పేస్ట్ -కొత్తిమీర -పుదీనా -కారం -పసుపు -ఉప్పు -ధనియాల పొడి -వేయించిన జీలకర్ర పొడి -గరం మసాలా -నిమ్మకార రసం -పెరుగు -పచ్చి బఠానీ -కుంకుమ పువ్వు -వేడిపాలు -అనాస పువ్వు

హైదరాబాద్ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ తయారీ విధానం -ముందుగా ఒకటిన్నర కప్పు అంటే 325 గ్రాముల బాస్మతి బియ్యంని గంట పాటు నానబెట్టుకోండి. -తర్వాత స్టవ్ ఆన్ చేసి బాండీ పెట్టి అందులో నీళ్లు పోసి బాగా మరిగించాలి. -మరుగుతున్న నీళ్లల్లో చెక్కు తీసిన 1 బంగాళదుంప ముక్కలు,6 ఫ్రెంచ్ బీన్స్, 1 క్యారెట్ ముక్కలు, క్యాలీఫ్లవర్ ముక్కలు కొన్ని, చిటికెడు పసుపు,కొంచెం ఉప్పు వేసి ఉడికించండి. -70 శాతం వరకు ఉడికిన తర్వాత అంటే 5 నిమిషాల్లో పూర్తిగా ఉడుకుతాయి అనుకున్నప్పుడు వీటన్నింటిని బాండీలోనుంచి ఓ బౌల్ లోకి తీసుకొని వాటిమీద కొన్ని చన్నీళ్లు పోసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు అడుగు మందంగా ఉండే గిన్నెలో ఈ ఉడికించినవన్నీ వేసేయండి. ఇందులోనే అరగంట పాటు వేడి నీటిలో నానబెట్టిన పిడికెడు పచ్చి బఠానీ, పావు కప్పు ఫ్రైడ్ ఆనియన్,2 పచ్చిమిర్చి చీలికలు, 1 ఇంచు దాల్చిన చెక్క,5 యాలకలు, 1 టీస్పూన్ షాజీరా,1 బిర్యానీ ఆకు,4 లవంగాలు, 1 టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 2 టేబుల్ స్పూన్ల కొత్తిమీర, 2 టేబుల్ స్పూన్ల పుదీనా,1 టేబుల్ స్పూన్ కారం, పావు చెంచా పసుపు,తగినంత ఉప్పు,1 టీస్పూన్ ధనియాల పొడి, 1 టీస్పూన్ వేయించిన జీలకర్ర పొడి, అర టీస్పూన్ గరం మసాలా,నిమ్మకార రసం కొంచెం వేసి అన్నీ కలిసేటట్లు బాగా కలపండి. -తర్వాత అందులోనే అరకప్పు మీగడతో ఉన్న పెరుగు వేసి కలిపి 2 టేబుల్ స్పూన్ల నెయ్యి, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి కలిపి గిన్నెను పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు మరో పెద్ద గిన్నెను స్టవ్ మీద పెట్టి అందులో 2 లీటర్ల నీళ్లు పోసి అవి కొంచెం వేడయ్యాక అందులో 6 లవంగాలు, 6 దంచిన యాలకలు, 1 నల్ల యాలక, 1 టీస్పూన్ షాజీరా,1 బిర్యానీ ఆకు,1 అనాస పువ్వు,2 టేబుల్ స్పూన్ల అల్లంవెల్లుల్లి పేస్ట్,ఇందులో ఉండే ఉప్పే రైస్ కి పడుతుంది కాబట్టి సరిపడా ఉప్పు వేసి నీరుని తెర్లకాగనివ్వండి.

నీళ్లు తెర్లకాగుతున్నప్పుడు అందులో గంటపాటు నానబెట్టిన బాస్మతి బియ్యం వేసి ఇందులోనే 1 పచ్చిమిర్చి చీలిక, అర చెక్క నిమ్మరసం పిండుకోండి. -70 శాతం వరకు అంటే పట్టుకుంటే సగంపైన ఉడికి ఇంకా కొంచెం పలుకు ఉండేట్లు ఉన్నప్పుడు రైస్ ని కొద్ది తీసి మసాలలన్నీ కలిపి ఉంచిన వెజిటేబుల్స్ మీద రెండు లేయర్స్ గా వేసుకోండి. తర్వాత 80 శాతం వరకు ఉడికిన రైస్ ని మరో లేయర్ గా, 90 శాతం ఉడికిన రైస్ ని మరో లేయర్ గా వేజిటేబుల్స్ మీద వేసుకోవాలి. -ఇప్పుడు బిర్యానీ గిన్నె స్టవ్ మీద పెట్టి అందులో అంచుల వెంట రైస్ ఉడికించుకున్న నీళ్లు కొద్దిగా, 2 టేబుల్ స్పూన్ల నెయ్యి,వేడి పాలల్లో చిటికెడు నానబెట్టిన కుంకుమ పువ్వు,పవు చెంచా గరం మసాలా,2 టేబుల్ స్పూన్ వేయించిన ఆనియన్,1 టీస్పూన్ కొత్తిమీర చల్లి మూతపెట్టేసి 15 నిమిషాలు లో ఫ్లేమ్ మీద ఉడికించుకోండి. తర్వాత స్టవ్ ఆపేసి మరో 15 నిమిషాలు వదిలేసేయండి. -ఇంతే హైదరాబాదీ స్పెషల్ వెజ్ దమ్ బిర్యానీ రెడీ.



## చికెన్ టిక్కా ఇంట్లోనే..

**చికెన్ టిక్కా తయారీకి కావాల్సిన పదార్థాలు :** బోన్‌లెస్ చికెన్ పెరుగు కారం ఉప్పు పసుపు అల్లం వెల్లుల్లి పేస్ట్ గరం మసాలా నిమ్మరసం ధనియాల పొడి కసూరి మేథీ బిర్యానీ మసాలా మిరియాల పొడి శనగ పిండి నూనె చికెన్ టిక్కా తయారీ విధానం ఈ చికెన్ టిక్కాను ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. మ్యారినేట్ సరిగ్గా చేసుకుంటే ఇంట్లో చేసుకునే చికెన్ టిక్కా హోటల్‌లో వాటికంటే మరింత రుచికరంగా ఉంటుంది. అలా చేసుకోవడానికి ముందుగా.. చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో ఇప్పుడు పెరుగు, కారం, ఉప్పు, పసుపు, అల్లం వెల్లుల్లి పేస్ట్, గరం మసాలా, నిమ్మరసం, ధనియాల పొడి, కసూరి మేథీ, శనగ పిండి, మిరియాల పొడి, బిర్యానీ మసాలా వేసుకోవాలి. ఇప్పుడు మనం వేసుకున్న మసాలాలు అన్నీ ఆ చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు మొత్తం చికెన్‌కు పట్టుకోవడానికి ఒక గంట పాటు మ్యారినేట్ చేసుకున్న చికెన్‌ను పక్కన పెట్టుకోవాలి. సాధారణంగా ఈ చికెన్ టిక్కాను కట్టెల పొయ్యి మీద చేసుకుంటేనే రుచి అద్భుతంగా ఉంటుంది

# సిట్ చీఫ్ సజ్జన్నార్ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి...) ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నోసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సీట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్




(మొదటి పేజీ తరువాయి...) ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు. హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.






(మొదటి పేజీ తరువాయి...)

అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది.ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

# పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి...)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవు తున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్ళీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్ఠాత్మక సంస్థల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరును శ్రీధర్ బాబు ఎండగట్టారు. తెలంగాణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎం వంటి ఉన్నత విద్యాసంస్థ వస్తుందని రాష్ట్రం ఎంతో ఆశగా ఎదురుచూసిందని, కానీ బ్జడెట్‌లో దాని ఊసే లేకపోవడం దారుణమన్నారు. అలాగే హైదరాబాద్ నగరవాసుల చిరకాల స్వప్నమైన మెట్రో ఫేజ్-2 విస్తరణకు నిధులు కేటాయిస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యా రంగంలో కేంద్రీయ, నవోదయ విద్యాలయాల కేటాయింపులో కూడా రాష్ట్రానికి మొండి చేయి ఎదురైందని విమర్శించారు. ఐటి, పారిశ్రామిక రంగంలో కీలకమైన సెమీ కండక్టర్ చిప్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ పరిశ్రమలను తెలంగాణకు కేటాయించడంలో కేంద్రం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని, గతంలోనూ ఇదే జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న లైఫ్ సైన్సెస్ , ఫార్మా పాలసీలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకోవడం మన పాలనకు నిదర్శనమని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కేంద్రం కూడా తన బాధ్యతను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్



తెలంగాణ ముచ్చట్లు

జగిత్యాల, ఫిబ్రవరి 02 : సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ -2010 యొక్క జిల్లా స్థాయి సమావేశం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఛాంబర్ లో జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజగౌడ్ మాట్లాడుతూ..ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని, రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్, పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని అన్నారు. ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్ ను గాని ఆడ్ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్

# మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని

## మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

తెలంగాణ ముచ్చట్లు

కరీంనగర్, ఫిబ్రవరి 02 : మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలపై ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహారణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలన్నారు. పోలింగ్ కు అవసరమైనమేర బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# కెసిఆర్‌కు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలు

## కార్యకర్తలకు కెటిఆర్ కృతజ్ఞతలు

(మొదటి పేజీ తరువాయి...) కార్యకర్తలు ఎక్కడికక్కడ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యం లో గ్రామగ్రామాన గర్జించిన కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 'నిన్న ఉదయం నుంచే గ్రామ గ్రామాన గర్జించిన మా కార్యకర్తలకు, సోషల్ మీడియాలో మద్దతుగా నిలిచిన వారియర్ లకు, ప్రతి పట్టణం లో కదంతొక్కి మోటర్ సైకిల్ ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలతో హోరెత్తించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా గొప్పగా పోరాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు.

# ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే

(మొదటి పేజీ తరువాయి...) ఎందుకు చేశారో? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# మేం గేట్లు తెరిస్తే

# బిఆర్ఎస్‌లో ఎవ్వరూ మిగలరు

(మొదటి పేజీ తరువాయి...) తాము రెండేళ్లలో బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదన్నారు. అక్రమంగా దోచుకున్న డబ్బులతో బీఆర్ఎస్ నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. తప్పు చేయకపోతే విచారణకు సహకరించాలి తప్ప.. భయపడటం ఎందుకని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎన్నో దుర్మార్గాలు జరిగాయన్నారు. అవన్నీ బయటపడాల్సి ఉందన్నారు.

# కులం కాదు... గుణం చూసి ఓటెయ్యాలి...

(మొదటి పేజీ తరువాయి...) రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడు తున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు.ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు.గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనిఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు.ఫేక్ కంపెనీలతోకాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి...) ముఖ్య మంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతి న్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన అక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించ కూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధార మైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు గానూ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి...) అలాగే మంచిర్యాలజిల్లాలో 93 మంది బాలురు, 25 మంది బాలికలు కలిపి 118 మందిని గుర్తించి, 15 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. బాల కార్మికులను నియమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల కార్మికులు, తప్పిపోయిన, వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను సీపీ అంబర్ కిషోర్ ఝూ అభినందించారు.

# సత్తుపల్లిలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

## 2వ వార్డులో గడప గడపకూ రాధిక బాబీ ప్రచారం

తెలంగాణ ముచ్చట్లు

సత్తుపల్లి, ఫిబ్రవరి 2 : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రెండో వార్డులో బీఆర్ఎస్ పార్టీఅభ్యర్థిని రాధిక బాబీ సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు.వార్డులోని ప్రతి గడపకూ తిరుగుతూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రాధిక బాబీ తన అనుచరులు, పార్టీ కార్యకర్తలతో కలిసి వార్డులోని ప్రతి వీధిని చుట్టేస్తున్నారు. మహిళలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని కొనసాగించాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆమె కోరుతున్నారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు.


EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in